నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
మంగళవారం | ఫిబ్రవరి 20, 2024 | www.navatelangana.com

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే చేయూత

ఉట్నూర్ : మండలంలోని కామాయిపేట గ్రామపంచాయతీ పరిధిలోని అలీగూడ గ్రామానికి చెందిన మడావి చందు ఇల్లు ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతైంది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మండల నాయకులకు సమాచారం అందించి, తక్షణమే బాధితులను ఆదుకోవాలని ఆదేశించారు. సోమవారం కాంగ్రెస్ మండల నాయకులు బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు అబ్దుల్ ఖయ్యూం, డిసిసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగంపల్లి చంద్రయ్య, ఎస్సి సెల్ జిల్లా కన్వీనర్ బిరుదుల లాజర్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు షేక్ సలీం, మాజీ సర్పంచ్ మడావి భీంరావు, నాయకులు ఉమేష్, దావుద్ పాల్గొన్నారు.



కరాటే పోటీల్లో 16 పతకాలు సాధించిన కేజీబీవీ విద్యార్థులు

నవతెలంగాణ-బోథ్

మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యార్థినులు 16 పతకాలు సాధించారు. ఇటీవల బెల్లంపల్లిలో సెకండ్ సెషనల్ ఇన్విటేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్‌లో విద్యార్థినులు పాల్గొన్నారని ఎస్ఓ లలిత తెలిపారు. ప్రథమ బహుమతిలో 6స్వర్ణ, ద్వితీయ బహుమతిలో 6 రజత, 4 కాంస్య పతకాలు సాధించారు. చక్కని ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పుష్పలత, రాజేశ్వర్ పాల్గొన్నారు.



అంగన్‌వాడీల ఆకలి కేకలు..!

- మూడు నెలలుగా దరిచేరని వేతనాలు
- అప్పులు చేస్తూ పిల్లలకు భోజనం పెడుతున్న వైనం
- సక్రమంగా కేంద్రాలకు రాని అద్దె బిల్లులు..సరకులు
- అపసోపాలు పడుతున్న అంగన్‌వాడీ ఉపాధ్యాయులు

చిన్నారులు, గర్భిణులు, బాలింతల ఆరోగ్యాన్ని పరిరక్షిస్తున్న అంగన్‌వాడీ ఉపాధ్యాయులు ఆకలితో అలమటిస్తున్నారు. ఒక నెల జీతం రాకుంటేనే ఆర్థికంగా ఇబ్బందులు ఎదురయ్యే ఈ రోజుల్లో ఏకంగా మూడు నెలలుగా వారికి వేతనాలు దరిచేరడం లేదు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా కుటుంబ పోషణ భారంగా మారడంతో ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. గత్యంతరం లేక అప్పులు తీసుకొచ్చి కేంద్రాలను నడిపించాల్సి వస్తోందని చెబుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో కొన్ని రోజులు ఆలస్యమైనా.. నెలనెలా సక్రమంగా వేతనాలు వచ్చేవి. కానీ కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాతనే వేతనాలు రావడంలో జాప్యం జరుగుతోందని అంగన్‌వాడీ ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీఖునే ఖాతాలో జీతం జమ చేస్తున్న ప్రభుత్వం.. అంగన్‌వాడీలను మాత్రం విస్మరించడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

చిన్నారుల ఆటపాటలు నేర్పిస్తూ పౌష్టికాహారం అందిస్తున్న అంగన్‌వాడీల పట్ల పాలక ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలోనూ కనీస వేతనం అమలు, అద్దె బిల్లుల చెల్లింపులు, క్రమబద్ధీకరణ తదితర అంశాలపై నిరంతరం పోరాడిన అంగన్‌వాడీలకు కొత్త ప్రభుత్వంలోనూ అదే పరిస్థితి ఎదురవుతోంది. ప్రస్తుతం ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 8వేలకు పైగా మంది అంగన్‌వాడీలు, ఆయాలు విధులు నిర్వర్తిస్తున్నారు. ఇందులో అంగన్‌వాడీలకు నెలకు రూ.11,650, ఆయాలకు రూ.8600చొప్పున ప్రభుత్వం వేతనం చెల్లిస్తోంది. ఈ అరకొర వేతనంతోనే వారు కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. కానీ నెలనెల సక్రమంగా వేతనాలు రాకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతేడాది సెప్టెంబర్‌లో సమ్మెకాలపు వేతనంతో పాటు డిసెంబర్, జనవరి నెలలకు సంబంధించి వేతనాలు రావాల్సి ఉంది. కానీ ఇప్పటి వరకు ప్రభుత్వం వీరి వేతనాల విషయంపై దృష్టిసారించడం లేదు. ఇప్పటికే వేతనాలు సరైన సమయంలో రావడం లేదని ప్రభుత్వ ఉద్యోగులు గత ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేయగా.. రాష్ట్రంలో కొలువుదీరిన కొత్త ప్రభుత్వం ఈ నెల నుంచి ఒకటో తేదీనే వారికి వేతనాలు జమ చేస్తోంది. కానీ అంగన్‌వాడీలు, ఆయాలకు సంబంధించి వేతనాలు విడుదల చేయడంలో మాత్రం నిర్లక్ష్యం వహిస్తోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

చాలా ఇబ్బందులు పడాల్సి వస్తోంది : సుభద్ర, అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు



మూడు నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉండటంతో ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. కుటుంబ పోషణ భారంగా మారుతోంది. అద్దె బిల్లులు కూడా సక్రమంగా రావడం లేదు. ఇతరుల వద్ద నుంచి అప్పులు తీసుకొచ్చి కేంద్రాలను నడిపించాల్సి వస్తోంది. ప్రభుత్వం దృష్టిసారించి పెండింగ్ వేతనాలు చెల్లించడంతో పాటు నెలనెలా సక్రమంగా జమ చేసేలా చర్యలు తీసుకోవాలి.

ప్రభుత్వం వెంటనే స్పందించాలి : కె.సునీత, అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు



గత మూడు నెలలుగా వేతనాలు రాకపోవడంతో అంగన్‌వాడీ ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అప్పులు తీసుకొచ్చి సరకులు కొనుగోలు చేయాల్సి వస్తోంది. ఆర్థిక భారంతో సతమతమవుతున్న అంగన్‌వాడీల పెండింగ్ వేతనాలను వెంటనే జమ చేసి ఆదుకోవాలి. మెయిన్ అంగన్‌వాడీలుగా గుర్తిస్తూ ఆర్డర్ కాపీలను అందించాలి. సమ్మె సమయంలో విధించిన డిమాండ్లను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకొని పరిష్కరించాలి. ప్రభుత్వం వెంటనే సమస్యలపై దృష్టిసారించి పరిష్కారానికి కృషిచేయాలి.

అద్దె బిల్లులు చెల్లించలేక అవస్థలు

ఉమ్మడి జిల్లాలో అనేక అంగన్‌వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. ముఖ్యంగా పట్టణ పరిధిలో ఇతరుల ఇండ్లను నెలవారీ అద్దె ప్రతిపాదికన ఇండ్లు తీసుకొని కేంద్రాలను నెలకొల్పారు. ప్రభుత్వం నెలనెలా చెల్లించాల్సిన అద్దె బిల్లులు ఏడాదికో సారి జమ చేస్తోంది. దీంతో అంగన్‌వాడీ ఉపాధ్యాయులే సొంత డబ్బులు వెచ్చించి అద్దె బకాయిలు చెల్లిస్తున్నారు. వీటితో పాటు ప్రతి నెలా గ్యాస్ సిలిండర్ కొనుగోలుతో పాటు సరకులు కూడా సక్రమంగా రాకపోవడంతో కేంద్రాల నిర్వహణ కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి వస్తోంది. ముఖ్యంగా గుడ్లు, పాలు, బియ్యం ఒకేసారి రావడం లేదు. ఒకసారి పాలు వస్తే..మరికొన్ని రోజులకు బియ్యం వస్తోందని..సరకులు ఒకేసారి లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీటితో పాటు రికార్డు బుక్‌లను కూడా కొనుగోలు చేయాల్సిన దుస్థితి తలెత్తుతోందని చెబుతున్నారు. వేతనాల కోసం అంగన్‌వాడీలు మళ్లీ ఆందోళన బాట పట్టారు.

పది, ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- అదనపు కలెక్టర్ శ్యామలదేవి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పదవ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ శ్యామలదేవి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 28 నుండి మార్చి 19 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతాయన్నారు. మొత్తం 21,527. మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. మార్చి 18 నుండి ఏప్రిల్ 1 వరకు పదో తరగతి పరీక్షలు ఉంటాయన్నారు. పదవతరగతి పరీక్షా కేంద్రాలు 53 ఏర్పాటు చేయడం జరిగిందని, 10,507 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. పరీక్షలను సాఫీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు పరీక్షల సమయాలకు అనుగుణంగా రవాణా సదుపాయం అందుబాటులో ఉండేలా బస్సులు నడిపించాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని ట్రాన్స్‌కో అధికారులను ఆదేశించారు. నిర్ణీత సమయానికి ప్రశ్నపత్రాలు కేంద్రాలకు చేరాలన్నారు. పరీక్షలు ప్రారంభం అయ్యే సమయానికి ముందే విద్యార్థులు తమకు కేటాయించబడిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పరీక్షలను సజావుగా కొనసాగేలా సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, పరిసర ప్రాంతాల్లో జిరాక్స్ సెంటర్‌లను మూసి వేయించాలని తెలిపారు.

టీఎన్జీవోస్ నూతన డైరీ ఆవిష్కరణ



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం(టీఎన్జీవోస్) డైరీని సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ శ్యామలదేవి సంఘ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డైరీ ఉద్యోగులకు ఉపయోగపడే విధంగా ఉందని పేర్కొన్నారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను శ్యామలదేవి దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సంద అశోక్, ప్రధాన కార్యదర్శి ఏ.నవీన్‌కుమార్, తిర్మల్‌రెడ్డి, జిల్లా బాధ్యులు జి.గోపి, చంద్రమోహన్, రాజేశ్వర్, ప్రశాంత్, నారాయణ, ఓంప్రసాద్, చంద్రశేఖర్, సుజాత, రాధ, సుమిత్ర, అన్నపూర్ణ, ఆశాజ్యోతి, రజిత, తాలూకా అధ్యక్షులు అడప మహేందర్, కార్యదర్శి అరుణ్‌కుమార్, గ్రంథాలయ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నూర్‌సింగ్, సాయి, మేదరి నవీన్, విక్రంత్, సంతోష్, రామకృష్ణ పాల్గొన్నారు.

గ్లోబల్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ మండల కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-నార్నూర్

గాదిగూడ మండల కేంద్రంలో సోమవారం గ్లోబల్ హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి జాతీయ ఉప కార్యదర్శి బుద్దరావు ఆధ్వర్యంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా హ్యూమన్ రైట్స్ జాతీయ కార్యదర్శి మాట్లాడుతూ మానవ హక్కులను ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని, పల్లె ప్రజల సమస్యలు తెలుసుకొని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ప్రతి పేద వాడికి హ్యూమన్ రైట్స్ కమిటీ అండగా ఉంటుందన్నారు. అనంతరం తహసీల్దార్ విజయానందం మానవ హక్కుల అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో సన్మానించి 30 రకాల హక్కుల కరపత్రం అందించారు. కార్యక్రమంలో మానవ హక్కుల రాష్ట్ర నాయకులు ఆత్రం రాము, సుదాం, గాదిగూడ మండల నూతన కమిటీ అధ్యక్షులు గెడం సెద్ము, ఉపాధ్యక్షులు సర్రే శంకర్, కార్యదర్శి కోట్నక్ కవిత, సభ్యులు చిక్రం లక్ష్మణ్, కోట్నక్ అంజన పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

అర్జీల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ శ్యామలదేవి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణిలో ఆమె అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 19 దరఖాస్తులు స్వీకరించామన్నారు. సంబంధిత అధికారులు అర్జీదారుని సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణిలో ఆర్డీఓ స్రవంతి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టాలని ఆందోళన

- గంట పాటు నిరసన
- ట్రాఫిక్‌కు అంతరాయం
- ఎమ్మెల్యే హామీతో ఆందోళన విరమణ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తాంసి బస్టాండ్ వద్ద రైల్వే అండర్ బ్రిడ్జిలను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ తాటిగూడ, భాగ్యనగర్, ఖుర్షిద్ నగర్, వడ్డెర కాలనీ, ఉస్మానియ నగర్ కాలనీ వాసులు ఆందోళన చేపట్టారు. సోమవారం పంజాబ్ చౌక్‌లో రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. దాదాపు రాస్తారోకో గంటకు పైగా సాగడంతో వాహనాలు ఇరువైపుల పెద్ద ఎత్తున నిలిచి పోయాయి. విషయం తెలుసుకున్న వన్ టౌన్, టూ టౌన్ సీఐలు అశోక్, సత్యనారాయణలు అక్కడికి చేరుకొని కాలనీ వాసులతో మాట్లాడానికి యత్నించిన వినలేదు. అనంతరం డీఎస్పీ జీవన్ రెడ్డి అక్కడికి చేరుకున్నారు. ఆందళన విరమించాలని కోరగా 40 ఏండ్లుగా తాము ఇబ్బందులు పడుతున్న ఎవరు పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు అన్నారు. అనంతరం ఎమ్మెల్యే పాయల్ శంకర్ అక్కడికి చేరుకొని ఆందోళన కారులతో మాట్లాడారు.



తాంసి బస్టాండ్ వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి తన వంతుగా పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చి ఆందోళన విరమించాలని కోరడంతో వారు విరామించారు.

కోర్టు స్టేతో ఆగిపోయిన పనులు



ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అండర్ బ్రిడ్జి పనులు చేపట్టామన్నారు. అసెంబ్లీలో కూడా ఈ విషయమై ప్రస్తవించడం జరిగిందని, భూ సేకరణ పరిహారంపై ప్రభుత్వంతో మాట్లాడడని తెలిపారు. నూతనంగా ఏర్పాడిన ప్రభుత్వం కావడంతో కొంత సమయం ఇవ్వాల్సి ఉంటుందన్నారు. వ్యాపారులు కోర్టును ఆశ్రయించారని తెలిసిందన్నారు. వారితో కూడా మాట్లాడి సమస్యను పరిష్కరించేలా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. 40 ఏండ్లుగా రైల్వే ట్రాక్ అవతల కాలనీ వాసులు అనేక ఇబ్బందులు పడ్డామని, ఇప్పుడు అండర్ బ్రిడ్జి పనులు ప్రారంభమైన నేపథ్యంలో వ్యాపారస్తులు స్టే తీసుకోవచ్చారని కాలనీ వాసులు తెలిపారు. అధికారులు ఈ విషయంలో చర్యలు తీసుకోని అండర్ బ్రిడ్జి పనులు చేపట్టేలా చూడాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమిస్తామని స్పష్టం చేశారు.

కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధించొచ్చు

- కలెక్టర్ బోర్కడే హేమంత్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ అన్నారు. ఈనెల 10న గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన 50 సంవత్సరాల పైబడిన వారికి నిర్వహించిన జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో బూరుగుడకు చెందిన శకుంతల ప్రథమ స్థానం సంపాదించగా, అదే కుటుంబానికి చెందిన దీప్తి, ఆనందరావులు బెల్లంపల్లిలో నిర్వహించిన జాతీయస్థాయి యోగ పోటీల్లో ద్వితీయ, తృతీయ స్థానాలు సంపాదించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారికి ప్రశంస పత్రాలు అందజేశారు. అనంతరం కలెక్టర్ బోర్కడే హేమంత్ మాట్లాడుతూ ప్రతిభకు వయస్సుతో సంబంధం లేదని ఆనందరావు కుటుంబ సభ్యులు నిరూపించారన్నారు. కృషి పట్టుదల ఉంటే సాధించ లేనిది ఏదీ లేదన్నారు. జిల్లాలోని యువతకు వీరు ఆదర్శప్రాయాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

హెచ్ఐవి పరీక్ష, లైంగిక సంబంధ వ్యాధులను అప్‌లోడ్ చేయాలి

- డీఎంఅండ్‌హెచ్ఓ డా.నరేందర్ రాథోడ్



ఆదిలాబాద్‌టౌన్ : హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం పోర్టల్‌లో హెచ్ఐవి పరీక్ష, లైంగిక సంబంధ వ్యాధుల వివరాలను అప్‌లోడ్ చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ సూచించారు. సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలోని సమావేశ మందిరంలో హెచ్ఎంఐఎస్ పోర్టల్‌లో హెచ్ఐవి, లైంగిక సంబంధ వ్యాధులు, హెచ్ఐవి పరీక్ష తదితర అంశాలను పొందుపరిచే విషయంపై జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన ఏఎన్ఎంలు, ల్యాబ్ టెక్నీషియన్లకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ సిబ్బంది క్షేత్రస్థాయిలో గర్భిణులు, ప్రజల నుండి పూర్తి సమాచారం సేకరించి పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. లైంగిక సంబంధిత వ్యాధులు వాటి లక్షణాలు, చికిత్స తదితర అంశాలపై సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ గజానన్ హెచ్ఐవి, ఎయిడ్స్ లైంగిక సంబంధిత వ్యాధులు, హెచ్ఐవి పరీక్ష తదితర అంశాల గురించి సిబ్బందికి అవగాహన కల్పించారు. నూతనంగా పొందుపరిచిన కాలం పోర్టల్‌లో నమోదు చేయు విధానాన్ని జిల్లా డాటా మేనేజర్ రమణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో డిపిఎంఓ వామన్‌రావు, ఎయిడ్స్ కంట్రోల్ యూనిట్ సిబ్బంది రాజశేఖర్, సతీష్, ఎల్డి రమణాచారి పాల్గొన్నారు.

పశుమిత్రలకు గౌరవ వేతనం అందించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్

నవతెలంగాణ-ఆసిఫాబాద్

రైతులకు, అధికారులకు మధ్య వారదులుగా ఉన్న పశుమిత్రలకు గౌరవ వేతనం అందించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ బోర్కడ హేమంత్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశుసంవర్థక శాఖ సేవలు రైతులకు అందజేయడంలో పశుమిత్రలు ముఖ్యపాత్ర పోషిస్తున్నారన్నారు. వీరికి ప్రభుత్వం ఎలాంటి గౌరవ వేతనం, పారితోషికం ఇవ్వకుండా వెట్టిచాకిరీ చేయించుకోవడం సరైనది కాదన్నారు. గుర్తింపు కార్డులు, యూనిఫాం, గ్లౌజులు, మాస్కులు, మెడికల్ కిట్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పశు మిత్రలందరికీ ఏఐ ట్రైనింగ్ ఇవ్వాలన్నారు. ఇతర స్కీమ్ వర్కర్స్‌కు ఇస్తున్నట్లుగా గౌరవ వేతనం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశుమిత్రల సంఘం జిల్లా అధ్యక్షురాలు బి.వనిత, జిల్లా కార్యదర్శి కే.శ్రీలత, కోశాధికారి ఎస్.పుష్ప, ఉపాధ్యక్షురాలు సునీత, సుజాత, సరిత, సహాయ కార్యదర్శులు కవిత, సరోజ, ఇందిరా, వనిత, సుజాత, రాజేశ్వరి పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

ఆదిలాబాద్-నిర్మల్

మంగళవారం | ఫిబ్రవరి 20, 2024 | www.navatelangana.com

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-నిర్మల్



నిర్మల్ రూరల్ మండలం అనంతపేట గ్రామానికి చెందిన బాధిత కొగురు లక్ష్మి కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన లక్ష్మి భర్త రాజన్న, కూతురు లింగవ్వ, రాజవ్వలను సోమవారం మాధస్తు సునీత రాజేశ్వర్ పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి వెంట కుల పెద్దమనిషి కోట చిన్న లింగన్న, మాజీ ఎంపిటిసి పంతులు, కుంటాల రాజేశ్వర్, మాజీ ఉపసర్పంచ్ పోశెట్టి, కంటే గంగాధర్, కోట లక్ష్మణ్, తాండ్ర భూమన్న, నేరెళ్ల చందు, వడ్డే పోశెట్టి, కంటే పోశెట్టి ఉన్నారు.

అంతర్జాతీయ ఆన్‌లైన్ వర్క్‌షాప్ ప్రారంభం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



పట్టణంలోని ప్రభుత్వ సంజయ్ గాంధి పాలిటెక్నిక్ కళాశాలలో "డేటా సైన్స్ యూజింగ్ పైతాన్" అనే అంశంపై విద్యార్థుల అంతర్జాతీయ ఆన్‌లైన్ వర్క్ షాప్‌ను ప్రిన్సిపల్ పి.భరద్వాజ సోమవారం ప్రారంభించారు. అఖిల భారత సాంకేతిక విద్యా మండలి, బ్రెయినోవిజన్ సంస్థల సహకారంతో ఈ వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు. ఈనెల 19 నుంచి 23 వరకు ఐదు రోజులపాటు ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ ఆన్‌లైన్ విద్యార్థుల వర్క్ షాప్‌లో పలు విద్యా సంస్థలు పాల్గొంటున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు రాజ్ కుమార్, వీరస్వామి, రాజన్న, సుజయ్, అనిల్ కుమార్ చౌహాన్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి రాజేష్, అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

శివాజీ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్
- జిల్లా వ్యాప్తంగా ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

హిందువుల ఆరాధ్యుడు ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తు, ఆ రోజును సెలవు దినంగా ప్రకటించాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ కోరారు. సోమవారం శివాజీ చౌక్‌లో నిర్వహించి శివాజీ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా పూజలు చేసి జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ చరిత్ర, త్యాగం, ధైర్యసాహసల గురించి నేటి తరం యువతకు తెలియజేలన్నారు. ఆయన పరిపాలన, తెగువ గర్వించదగ్గదని, శివాజీ అడుగు జాడల్లో నడుస్తు హైందవ ధర్మాన్ని పరిరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు లాలామున్న, రాజేష్, బోయర్ విజయ్, జ్యోతి రెడ్డి, విశ్వ హిందూ పరిషత్ నాయకులు దశరత్ పటేల్ పాల్గొన్నారు.

సొంత ఖర్చులతో శివాజీ విగ్రహం ఏర్పాటు చేసిన మాజీ మంత్రి

శివాజీ జయంతిని పురస్కరించుకోని సోమవారం రణదివేనగర్ కాలనీలో రూ.3 లక్షల 50 వేల తన సొంత ఖర్చులతో మాజీ మంత్రి జోగు రామన్న ఏర్పాటు చేసిన శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ మహనీయుల చిత్రటాలకు పూజలు చేసి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాలనీ వాసులు మాజీ మంత్రిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్, వైస్ చైర్మెన్ జహీర్ రంజానీ, కౌన్సిలర్ కోవ రవి, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

మరో పక్క డీసీసీబీ చైర్మెన్ అడ్డి బోజారెడ్డి, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి శివాజీ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ చైర్మెన్ దామోదర్ రెడ్డి, జైనథ్ జెడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకట్ రెడ్డి, నగేష్, సామరూపేష్ రెడ్డి, మంచికట్ల ఆశమ్మ గిమ్మ సంతోష్, కృష్ణరెడ్డి, ఎల్మ రాంరెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, అశోక్, రామన్న పాల్గొన్నారు.

హిందు ఉత్సవ సమితి ఆధ్వర్యంలో..

సనాతన హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శివాజీ మహారాజ్‌కు ఘన నివాళులర్పించారు. శివాజీ చౌక్‌లో శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి జై శివాజీ, జై భవాని అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సనాతన హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు ప్రమోద్ ఖత్రి, ప్రధాన కార్యదర్శి గేడం మహాదేవ్, కోశాధికారి సూర్యకాంత్, ఉపాధ్యక్షుడు రవీందర్, ఉరాడే సుభాష్, లచ్చు, సంజీవ్, నర్సోజి, ఎన్నువార్ రాజు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..

మాజీ మంత్రి జోగు రామన్న శివాజీ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. స్థానిక శివాజీ చౌక్‌లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హైంద దర్మ స్థాపనకు శివాజీ చేసిన కృషి ఎనలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్, బీఆర్ఎస్ నాయకులు ప్రహ్లాద్, పరమేశ్వర్, రాము, నారాయణ, రంగినేని శ్రీనివాస్ రావ్, విశ్వహిందూ పరిషత్ నాయకులు దశరత్ పటేల్ పాల్గొన్నారు.

సిరికొండ : మండల కేంద్రంతో పాటు మండలంలోని సోంపల్లి, పొన్న, రాంపూర్ గ్రామాల్లో సోమవారం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పొన్న ఎక్స్ రోడ్‌లో యువకులు రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు రక్త దానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెంటన్న, బాలాజీ, గోవింద్ రావ్, మల్లారెడ్డి, ప్రకాష్, గజనంద్, సదానంద్ పాల్గొన్నారు.

జైనథ్ : మండలం కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 349వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఛత్రపటి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చిలుకూరి లింగారెడ్డి, నారకట్ల ప్రతాప్, బండి సంతోష్, తిరుపతి వారి సాయికిరణ్, సంతోష్, వార్డు సభ్యులు అనిల్, గొడుగుల సత్యనారాయణ పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి : మరాఠా సామ్రాజ్య వీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ 394 వ జయంతి వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ జయంతి వేడుకల్లో నాయకులు కేశవ్ ముస్లే, బాబు ముండే, చంపత్ రావ్, వికాస్ ఫడ్ పాల్గొన్నారు.



ఉట్నూర్ : మండలంలోని శివాజీ చౌక్, శ్యామ్‌పూర్‌తో పాటు తదితర గ్రామాల్లో హిందూ వాహిని ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 394వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ విగ్రహం, చిత్రపటాలకు పూజమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, యువకులు పాల్గొన్నారు.

నార్నూర్ : మండలంలో ఛత్రపతి శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. తాడిహత్నూర్‌లో జరిగిన శివాజీ జయంతిలో వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ శివాజీ మహారాజ్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముందుగా గ్రామంలో గాంధీ చౌక్ నుంచి అంబేద్కర్ చౌక్ వరకు శోభాయాత్ర ర్యాలీ నిర్వహించారు. సేవాదాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో జయంతి ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ జాదవ్ ఉమాజీ, మండల మహిళా అధ్యక్షురాలు జాదవ్ విద్యారాణి, ఉత్సవ కమిటీ సభ్యులు కేంద్రే సంతోష్, గ్రామ మార్కెట్ కమిటీ సభ్యులు కోటగిరి విశాల్, మాజీ సర్పంచ్ రాథోడ్ మధుకర్, మాజీ ఉప సర్పంచ్ విష్ణు ఫడ్, గ్రామ పెద్దలు రామ్ కిషన్, రాము పటేల్ పాల్గొన్నారు.

కుభీర్ :మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో సోమవారం ఛత్రపతి శివాజి మహారాజ్ 394వ జయంతి వేడుకలను ఘనంగా జరుపున్నారు. గ్రామాల్లో ఆర్య మరాఠా ఆధ్వర్యంలో ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. శివాజి మహారాజ్ విగ్రహానికి పాలాభిషేకం, పూజ నిర్వహించారు. కార్యక్రమంలో దుధ్మాస్ మహారాజ్, దత్తహరి పాటిల్, ఆనందరావు పాటిల్, ప్రేమానంద్ పాటిల్, దిగంబర పాటిల్, గణేష్ పాటిల్, ఉపస్ని బాబా పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: మండలంలోని అన్ని గ్రామాల్లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పొట్టపెల్లి-కే గ్రామంలో ఓబీసీ మండల మోర్చా ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు నాగుల రాజ్‌కుమార్, అశోక్, సాయన్న, వెంకటేష్, శ్రీకాంత్, అజయ్, అఖిల్, సంతోష్, సాయి అఖిల్,చారి పాల్గొన్నారు.


సిరికొండ


లక్ష్మణచాంద


కుభీర్

పేదల ఆకలిని తీర్చేడమే బొజ్జన్న బువ్వ



నవతెలంగాణ-ఉట్నూర్

సుదూర ప్రాంతాల నుండి తమ సమస్యల పరిష్కారం కోసం ఐటీడీఏ కార్యాలయానికి వచ్చే అర్జీదారుల ఆకలిని తీర్చడమే బొజ్జన్న బువ్వ ముఖ్య లక్ష్యమని మాజీ సర్పంచ్ ఆత్రం రాహుల్ పేర్కొన్నారు. సోమవారం ఐటీడీఏ కార్యాలయం ఎదుట 'బొజ్జన్న బువ్వ' అన్నదానం నిర్వహించారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు ఈ అన్నదానం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి సోమవారం ఈ అన్నదానం ఉంటుందని తెలిపారు. ఐటీడీఏ కార్యాలయానికి వచ్చే అర్జీదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అచ్చ దేవానందం, వెడ్మ బొజ్జు యువసైన్యం సభ్యులు మెస్రం నగేష్, అక్షయ్, కాంగ్రెస్ నాయకులు కొత్తపల్లి మహేందర్, కాంబ్లే సునీల్, కలిం పాల్గొన్నారు.

నేడు కళాశాలలో పోటీ పరీక్షలపై సదస్సు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో ఈనెల 20న గ్రూప్స్ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగులకు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, కెరీర్ గైడెన్స్ సెల్ కోఆర్డినేటర్ డా.ఎమ్.నర్సింగ్ రావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా జిల్లా ట్రైనీ కలెక్టర్ వికాస్ మహతో, రిసోర్స్ పర్సన్స్ విష్ణువర్ధన్, డైరెక్టర్ విష్ణు ఐఎస్ అకాడమీ హైదరాబాద్, ఫర్ సివిల్ సర్వీసెస్ ఫ్యాకల్టీ పురుషోత్తమ్ రెడ్డి పాల్గొంటారని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని డిగ్రీ, పీజీ చదువుతున్న వారు, పోటీ పరీక్షలు రాస్తున్న ఔత్సాహికులు, నిరుద్యోగులు అందరూ తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

దరఖాస్తులను స్వీకరించిన పీఓ

నవతెలంగాణ-ఉట్నూర్

ఐటీడీఏలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో పీఓ ఖుష్బు గుప్తా పాల్గొన్నారు. ఐటీడీఏ పరిధిలోని ఆయా గ్రామాల నుంచి వచ్చిన దరస్తుదారుల నుంచి వినతులను స్వీకరించి వాటిని పరిష్కరించాలని సంబంధిత శాఖ అధికారులకు అందించారు.

మార్కెట్ కమిటీ చైర్మెన్ మైనార్టీకి ఇవ్వాలి

నవతెలంగాణ-బోథ్

మార్కెట్ కమిటీ చైర్మెన్ పదవులు నియోజకవర్గంలో ఒక్కచోటైన మైనార్టీకి కేటాయించాలని రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం ఉపాధ్యక్షురాలు షేక్ రజియా బేగం కోరారు. సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా నియమించబోయే మార్కెట్ కమిటీ చైర్మెన్‌లలో బోథ్ నియోజకవర్గంలో ఒక్క చోటైనా మైనారిటీకి కేటాయించాలని కోరారు. వివిధ మండలాలలో రిజర్వేషన్లు ముందుగానే ఇవ్వడంతో బోథ్ మార్కెట్ కమిటీ చైర్మెన్ పదవి మైనారిటీకి అవకాశం ఇవ్వాలన్నారు.

మాజీ సర్పంచులకు సన్మానం



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

పదవీ కాలం ముగిసిన సర్పంచులకు సోమవారం గ్రామస్తుల ఆధ్వర్యంలో సన్మానం చేశారు. మండలంలోని వాల్గొండ, శంకర్ గూడ తదితర పంచాయతీల్లో ప్రత్యేకాధికారులు పదవీ బాధ్యతలను స్వీకరించారు. వాల్గొండలో మాజీ సర్పంచ్ కినక జుగాది రావ్, ఉప సర్పంచ్ సెడ్మే పులాబాయికు పంచాయతీ కార్యదర్శి చవాన్ జీవన్, గ్రామస్తులు శాలువతో సన్మానించారు. అనంతరం ప్రత్యేకాధికారి రాజశేఖర్ పదవీ బాధ్యతలను స్వీకరించారు. శంకర్ గూడలో మాజీ సర్పంచ్ లక్ష్మణ్‌ను సత్కరించారు. అనంతరం మండల తహసీల్దార్ ప్రవీణ్ ప్రత్యేకాధికారిగా బాధ్యతలు చేపట్టారు.

ఆలయ నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

పట్టణంలోని కృష్ణ నగర్‌లో నూతనంగా నిర్మించనున్న కృష్ణ ఆలయంలో కాలనీ వాసులు చందాల రూపంలో సమకూర్చుకొని ఆలయ నిర్మాణానికి ముందడుగు వేశారు. సోమవారం వేద పంతుల మంతోచ్చరణల నడుమ ప్రత్యేక పూజలు చేసి భూమి పూజ చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంతులు కల్యాణ చక్రవర్తి, కాలనీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భూశెట్టి మహేందర్, ఎంబడి మహేందర్, రమేష్, ఆనంద్ రావ్, సత్యనారాయణ గౌడ్, గోకుల్, సంజయ్, మహేందర్ యాదవ్, దేవేందర్ గౌడ్ పాల్గొన్నారు.



ప్రజా సంక్షేమమే లక్ష్యం



నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమం కోసమం చిత్తశుద్ధితో పని చేస్తుందని డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. సోమవారం మండలంలో భీంసరి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ. 5 లక్షల చేపట్టిన అభివృద్ధి పనులకు స్థానిక ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం చిత్త శుద్ధితో పని చేస్తుందని, ప్రజల ఆశయాలకనుగుణంగా రేవంత్ రెడ్డి సర్కార్ ప్రజాపాలన సాగిస్తూ ప్రజల విశ్వాసాన్ని చూరగొందన్నారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జైనథ్ జెడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ మంచికట్ల ఆశమ్మ, భీంసరి ఎంపీటీసీ బిక్కి గంగాధర్, సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్, బాయిన్‌వార్ గంగారెడ్డి, భరత్ వాగ్మరే, కోరేటి కిషన్, ఎంఏ షకీల్, లతీఫ్, ప్రభాకర్, ఎల్మ రామ్ రెడ్డి, ఆడే విట్టల్, రాహుల్ పాల్గొన్నారు.

సమ్మక్క-సారక్క జాతరపై మాక్ జడ్పీ సమావేశం



నవతెలంగాణ-తలమడుగు

మేడారం సమ్మక్క-సారక్క జాతరను పురస్కరించుకొని మండలంలోని ఖోడద్ గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులు మాక్ జడ్పీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేయాలని, పర్యావరణాన్ని, ప్రకృతిని కాపాడుతూ పరిరక్షించుకుంటూ భక్తులు మొక్కులను తీర్చుకొని వనదేవతలను కొలుచుకోవాలని తెలియజేస్తూ సమావేశం ద్వారా తెలియజేశారు. పాఠశాల హిందీ ఉపాధ్యాయులు సుకుమార్ పెట్కులే మార్గదర్శనంలో డ్రాయింగ్ ఉపాధ్యాయులు కిరణ్ కుమార్ సహకారంతో మాక్ సమావేశం నిర్వహించారు. 8, 9వ తరగతి విద్యార్థులు హర్షిత, సానియా, రోష్మిత, అఫ్రిన్, కీర్తన జిల్లా పరిషత్ సీఈఓ, జిల్లా పరిషత్ చైర్మెన్‌గా, జెడ్పిటిసి సభ్యులుగా, ప్రెస్ రిపోర్టర్లుగా వ్యవహరించి అందరి మన్ననలు పొందారు. వీరి ప్రతిభకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణకుమారి అభినందనలు తెలియజేశారు.

టీఏజీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం(టీఏజీఎస్) క్యాలెండర్‌ను ఎంపీ సోయం బాపూరావు, డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజరెడ్డి సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. సోమవారం వారిని వేర్వేరుగా కలిసిన సంఘం నాయకులు క్యాలెండర్‌ను అవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను తెలిపేలా క్యాలెండర్‌ను తయారు చేయడాన్ని అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి పూసం సచిన్, జిల్లా అధ్యక్షులు ఉయిక విష్ణు, ఉపాధ్యక్షులు లంకా రాఘవులు, మేస్రం మహేష్, ఆత్రం కిష్టన్న పాల్గొన్నారు.

అలేఖ్యను హత్య చేసిన నిందితున్ని శిక్షించాలని ధర్నా



నవతెలంగాణ-ఖానాపూర్‌టౌన్

వారం క్రితం అలేఖ్యను హత్యచేసిన నిందితున్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సోమవారం వివిధ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు ధర్నా చేశారు. అలేఖ్య కుటుంబ సభ్యులతో కలిసి తెలంగాణ చౌక్‌లో బైటాయించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. ఈ హత్య విషయంలో ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫాస్ట్‌ట్రాక్ కోర్టును ఏర్పాటు చేసి నిందితునికి సత్వరమే శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలేఖ్య కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు నంది రామయ్య, దుర్గం నూతన్‌కుమార్, నాగెల్లి నర్సయ్య, గొర్రె గంగాధర్, జన్నారపు శంకర్, కావలి సంతోష్, రాజేశ్వర్, జహీర్ పాల్గొన్నారు.

గిట్టుబాటు ధర చట్టాన్ని ప్రవేశపెట్టాలి



నవతెలంగాణ-బోథ్

రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర చట్టాన్ని పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక బీడీ కార్మిక సంఘ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో దేశవ్యాప్తంగా రైతుల ధర్నాలకు దిగివచ్చిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మూడు నల్ల చట్టాలను రద్దు చేశారన్నారు. రైతుల పంటలకు మద్దతు ధర చట్టాన్ని తీసుకువస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. హామీ అనుగుణంగా పార్లమెంట్‌లో గిట్టుబాటు ధర చట్టాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గోవర్ధన్, దాస్, రాములు, నరేష్, ప్రేమ్, సుమేర్ పాషా పాల్గొన్నారు.

నూతన కమిటీకి టీఎన్జీఓస్ సన్మానం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రింట్ మీడియా ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటీని టీఎన్జీఓస్ యూనియన్ నాయకులు సన్మానించారు. సోమవారం జిల్లా కేంద్రంలో నుతంగా ఎన్నికైన అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఈధపు రవీందర్, ప్రధాన కార్యదర్శి చింతల అరుణ్ రెడ్డి, ట్రెజరర్ కిరణ్ కుమార్, కార్యదర్శి పిట్ల రామును టీఎన్జీఓస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అశోక్, నవీన్ కుమార్ శాలువతో సత్కరించి అభినందనలు తెలిపి మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీఓస్ సభ్యులు అడప నారాయణ, అరుణ్ కుమార్, నూర్ సింగ్, గంగాధర్, సంజయ్ ఉన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ-తలమడుగు

మండలంలోని లింగి గ్రామంలో రూ. ఐదు లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు జెడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి సోమవారం భూమి పూజ చేశారు. అనంతరం అదే గ్రామంలో ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కళ్యాణం లక్ష్మి రాజేశ్వర్, ఎంపీటీసీ వెంకన్న యాదవ్, గంగారం, మోహన్, సల్ల దేవన్న, విట్టల్, నారాయణ, పోచ్చన్న కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
కుమురంభీం ఆసిఫాబాద్
మంగళవారం | ఫిబ్రవరి 20, 2024 | www.navatelangana.com

రోగులకు పండ్ల పంపిణీ

నవతెలంగాణ-సిర్పూర్(టి)



తెలంగాణ రాష్ట్ర ఆలిండియా ఎస్‌సీ, ఎస్‌టీ ఆర్గనైజింగ్ అధ్యక్షుడు పుల్పగిరి మహేశ్వర్‌రాజ్ జన్మదిన వేడుకల సందర్భంగా జిల్లా ఆలిండియా కంపర్‌వేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిర్పూర్ ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు డోంగ్రె మాణిక్, సంతోష్, దుర్గం రజినీకాంత్, సంగ్డె సంతోష్, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

నవతెలంగాణ-ఆసిఫాబాద్



కార్యకర్తలకు అండగా ఉంటామని జెడ్పీటీసీ నాగేశ్వరరావు అన్నారు. జిల్లా కేంద్రంలోని జనకాపూర్‌కు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ కార్యకర్త రవి ద్విచక్ర వాహనంపై నుంచి కిందపడి గాయాలు కాగా వారిని వెంటనే ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా విషయం తెలుసుకుని మంచిర్యాలలోని మెడిలైఫ్ ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ముషీర్, ప్రసాద్ గౌడ్, శంకర్ పాల్గొన్నారు.

ప్రజావాణి సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ప్రజావాణి ద్వారా వచ్చిన సమస్యలు పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో భాగంగా జిల్లాలను వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి ద్వారా వచ్చే అర్జీల సంఖ్య తగ్గించేలా మండల స్థాయిలో అధికారులు పనిచేయాలన్నారు. మండల స్థాయిలో పరిష్కారం కాని సమస్య తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. అర్జీదారులకు భరోసా కల్పించే విధంగా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ లోకేశ్వరరావు, జెడ్పీ సీఓఈ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

జున్ను దేవయ్య మరణం తీరని లోటు

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

కాగజ్‌నగర్ కు చెందిన విశ్రాంత ఉద్యోగి, సీనియర్ సిటిజన్ జున్ను దేవయ్య మరణం తీరనిలోటని సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ, ఎం. పాపయ్య, సిద్ద దేవరాజులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ లో అనారోగ్యంతో సోమవారం తెల్లవారు జామున మరణించారని, కాగజ్‌నగర్, సిర్పూర్ లో ఉద్యోగం నిర్వహించి మంచి పేరు పొందారని పేర్కొన్నారు. దేవయ్య కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతి, వ్యక్తం చేశారు.

రేపటిలోగా ఈ-కేవైసీ చేయించుకోవాలి

నవతెలంగాణ-కాగజ్‌నగర్‌రూరల్

పీఎం కిసాన్ పథకం నగదు పొందేందుకు రైతులు ఈ నెల 21లోగా ఈ-కేవైసీ నమోదు చేయించుకోవాలని మాలిని క్లస్టర్ ఏఈఓ రంగు సృజన సూచించారు. మండలంలోని రేగులగూడలో సోమవారం 35 మంది రైతుల పీఎంకిసాన్ ఈ-కేవైసీ చేశారు. ఈ-కేవైసీ చేయించుకున్న రైతులకు కేంద్రం సంవత్సరానికి మూడు విడతలుగా రూ. 6000 వేల నగదు అందుతుందన్నారు. ఇంకా ఈ-కేవైసీ చేయించుకోని రైతులు 21లోగా చేయించుకోవాలని సూచించారు.

రేపు ప్రయివేట్ ఉద్యోగాల జాబ్ మేళా

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ప్రయివేట్ కంపెనీలో ఉద్యోగాల కల్పనకు ఈనెల 21న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీ సాయి ఆగ్రో టెక్నాలజీలో 50 మంది ఫీల్డ్ ఆఫీసర్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, ఆసక్తి అర్హత కలవారు బుధవారం ఉదయం 11 గంటలకు జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారిపై ఉన్న పీఎంకేకే కార్యాలయంలో హాజరు కావాలని సూచించారు. ఇతర వివరాల కోసం ఉపాధి కల్పన శాఖ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

ఎంపీపీ అవిశ్వాసంపై ఉత్కంఠ..!

- కోర్టు స్టే తెచ్చుకున్న ఎంపీపీ
- ఇతర పార్టీలో చేరేందుకు ఎంపీటీసీల ఆసక్తి..?

నవతెలంగాణ-సిర్పూర్(టి)

సిర్పూర్ మండల ప్రజా పాలక మండలిలో కొన్ని రోజుల నుండి అంతర్గత పోరు జరుగుతున్న విషయం తెలిసిందే. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎనిమిది మంది ఎంపీటీసీ సభ్యులు, దీనిలో ఆరుగురు ఎంపీపీపై అవిశ్వాస తీర్మానానికి ముగ్గుచూపడం గమనార్హం. కొన్ని రోజుల నుండి రెండు వర్గాలుగా విడిపోయి ఎంపీపీ సునార్కర్ సువర్ణ ప్రభుత్వం నుండి వచ్చే నిధులను సభ్యులకు తెలియనివ్వకపోవడం, ప్రజలకు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు చేరవేయడంలో నిర్లక్ష్యం, సభ్యులకు కనీస గౌరవ మర్యాదలు ఇవ్వకపోవడంతో ఈ నెల 9న కాగజ్‌నగర్ ఆర్‌డీఓ సురేష్‌కు ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాల్సిందిగా వినతిపత్రం ఇచ్చారు. ఎంపీటీసీల కోరిక మేరకు ఈ నెల 27న అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడుతున్నట్టు పలు ఎంపీటీసీలకు నోటీసులు జారీ చేశారు. దీనికి ఎంపీపీ సునార్కర్ అవిశ్వాస తీర్మానాన్ని వాయిదా వేయడానికి హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు స్టే అవిశ్వాస తీర్మానాన్ని ఆపాలని స్టే విధించింది. మరో వర్గం కూడా కోర్టును ఆశ్రయించగా సోమవారం రాష్ట్రవ్యాప్తంగా 30 మంది ఎంపీపీలపై ఉన్న అవిశ్వాస తీర్మానంపై 30వ బెంచీ హైకోర్టు ప్రభుత్వ అడ్వకేట్ జనరల్‌కు శుక్రవారం వివరణ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసినట్టు సమాచారం.

విశ్వాసం లేని అవిశ్వాసం...

మండల ప్రజా పాలన నాలుగున్నర సంవత్సరాలు ముగిసినప్పటికీ ఈ ఐదు నెలల కోసం అవిశ్వాసం పెట్టడానికి కారణమేంటో తెలియడంలేదు. రాబోయే పార్లమెంటు, సర్పంచ్‌ల ఎన్నికల్లో బీఆర్ఎస్‌లో ఉన్న కార్యకర్తలను, అలాగే ఓటర్లను ఇతర పార్టీల వైపు మొగ్గు చూపకుండా ఆడుతున్న నాటకమేమో లేక నియోజకవర్గంలో బీజేపీ ఎమ్మెల్యే అధికారంలో ఉండగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనూహ్యంగా పుంజుకొని అధికారం చేపట్టింది. స్థానిక సంస్థల్లో ఓటర్లను, నాయకులను మభ్యపెట్టడానికే ఈ ఆడుతున్న విశ్వాసం లేని అవిశ్వాస తీర్మానం ఉందని పలువురు చర్చించుకుంటున్నారు.

ఇతర పార్టీలో చేరేందుకు ఎంపీటీసీల ఆసక్తి..?

ప్రస్తుత బీఆర్‌లో ఉన్న ఎంపీటీసీలకు సరైన గౌరవం దక్కడం లేదనే సాకుతో అవిశ్వాస తీర్మాణం పెట్టారనే ఆరోపణలు కూడా వస్తున్నాయి. అయితే ఇటీవల సర్పంచుల పదవీ కాలం ముగియడం, బీఆర్ఎస్ అధికారం కొల్పోవడం, కాంగ్రెస్, బీజేపీకి మంచి క్రేజ్ ఉన్న నేపథ్యంలో ఎంపీటీసీలు అటూ మొగ్గు చూపుతున్నారా..? అనే అనుమానలు వ్యక్తం అవుతున్నాయి. నాలుగున్నర ఎండ్లుగా లేని అవిశ్వాసం చివరి ఐదు నెలల్లో వచ్చిందంటే ఇందులో ఏ మతలబు ఉందో అర్థం కావడం లేదు. ఇక పార్లమెంట్ ఎన్నికలు, తరువాత స్థానిక ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ ఇలాంటి పరిణమాలు ఎటు వైపు దారితీస్తాయో వెచిచూడాలి.



ఆర్‌డీఓకు అవిశ్వాస నోటీస్ ఇస్తున్న ఎంపీటీసీలు(ఫైల్)



స్టే కాపీ చూపిస్తున్న ఎంపీపీ సునార్కర్ సువర్ణ(ఫైల్)

ప్రారంభమైన ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన

నవతెలంగాణ-వాంకిడి

మండలకేంద్రంలోని ఇందిరానగర్ కాలనీలో శ్రీ ఆభయాంజనేయ స్వామి శివపంచాయతన విగ్రహ ప్రతిష్టాపన హోమం కార్యక్రమాలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా శివకేశవ ఆలయ సమీపంలో గల చిక్లి నది నుండి కళశాల్లో జలాన్ని సేకరించి శివకేశవ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం 108 కళశాలు, విగ్రహాలతో భాజాభజంత్రీల మధ్య శోభాయాత్ర నిర్వహించారు. శివకేశవ ఆలయం నుండి ప్రారంభమైన శోభాయాత్ర నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి ఆలయం వరకు సాగింది. అనంతరం యోగశాల ప్రవేశం, అగ్నిప్రతిష్ట, నవగ్రహ హోమం నిర్వహించారు. మరో రెండు రోజుల పాటు కార్యక్రమాలు కొనసాగుతాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మశ్రీ బట్టి సీతారామ శర్మ, బ్రహ్మశ్రీ ఇందారపు శంకర్ శర్మ, వేదపండితులు, మాజీ సర్పంచ్ తుకారాం, ఎస్ఐ సాగర్, నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.



కానిస్టేబుల్ ట్రైనింగ్‌కు వెళ్తున్న యువకుడికి సన్మానం



నవతెలంగాణ-దహెగాం

మండలంలోని గిరవెల్లి గ్రామానికి చెందిన రౌతు సాగర్ ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాడు. సోమవారం ట్రైనింగ్ వెళ్తున్న సందర్భంలో గ్రామస్తులు సాగర్‌ను ఘనంగా సన్మానించారు. ప్రతి ఒక్కరు సాగర్‌ను ఆదర్శంగా తీసుకొని ఉద్యోగాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రౌతు మధూకర్, బుజాడి వెంకన్న, కార్ అంజన్న, డుబ్బుల దిలీప్, కారు శంకర్, కారు వెంకన్న, రాజన్న, శేఖర్, దామోదర్ పాల్గొన్నారు.

రేపు హాస్టల్ వర్కర్ల విస్తృతస్థాయి సమావేశం



నవతెలంగాణ-ఆసిఫాబాద్

గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ డైలీవేజ్ అండ్ అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా విస్తృతస్థాయి సమావేశం బుధవారం జిల్లా కేంద్రంలోని పోస్ట్ మెట్రిక్ బాలుర వసతి గృహంలో నిర్వహించనున్నట్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు టేకం ప్రభాకర్ తెలిపారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ డైలీవేజ్ కార్మికులను అవుట్ సోర్సింగ్ విదానంలోకి మార్చే ఆలోచనను విరమించుకోవాలనీ, పీఎంహెచ్ అవుట్ సోర్సింట్ వర్కర్లకు జీఓ నెం.60 ప్రకారం వేతనాలు పెంచి ఇవ్వాలన్నారు. పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలనీ, పనిచేస్తున్న కార్మికుల సంఖ్యకనుగుణంగా అవసరమైన బడ్జెట్ కేటాయించాలన్నారు. డైలీవేజ్ అవుట్ సోర్సింగ్ వర్కర్ల సమస్యలతో పాటు పెండింగ్ వేతనాలు చెల్లింపులకై బుధవారం జరిగే జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి జిల్లా కమిటీ సభ్యులు, ప్రతి పాఠశాల నుండి తప్పనిసరిగా ఒకరు చొప్పున హాజరు కావాలని కోరారు. మధ్యాహ్నం 12 గంటలకు కుమురం భీమ్ స్టడీ సర్కిల్‌లో సమావేశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా గౌరవఅధ్యక్షులు వెలిశాల కృష్ణమాచారి, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాజేందర్, యూనియన్ జిల్లా నాయకులు ఛాయ, శంకర్ పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజీ సేవలు అనిర్వచనీయం



ఆసిఫాబాద్



వాంకిడి



బెజ్జూరు



కౌటాల

- ఎమ్మెల్యే కోవ లక్ష్మీ
- జిల్లా వ్యాప్తంగా ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఛత్రపతి స్ఫూర్తి ప్రధాతగా భావిస్తారనీ, మనం కూడా ఛత్రపతి సేవలు గుర్తు చేసుకోవడం చారిత్రక అవసరమని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మీ అన్నారు. జిల్లా కేంద్రంలో ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, ఆరే సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు జైరామ్, జెడ్పీటీసీ నాగేశ్వరరావు, కాంగ్రెస్ ఇన్‌చార్జి శ్యాంనాయక్‌తో కలిసి ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ చత్రపతి శివాజీ యుద్ధ, రాజనీతి ఎంతో తెలిసినవాడని కొనియాడారు. అటువంటి వ్యక్తి జయంతి వేడుకలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. బ్రిటిష్‌కు వ్యతిరేకంగా శివాజీ చేసిన పోరాటం కొనియాడదగినదన్నారు. ఆరె కులంలో ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాలని అప్పుడే ప్రభుత్వ ఫలాలు అందుతాయని తెలిపారు. ప్రతి కులం అభివృద్ధి కోసం ప్రభుత్వం పని చేయాలని ప్రభుత్వం అందించే పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆరే సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ తమ కులాన్ని ఓబీసీలో చేర్చాలని కోరారు. జిల్లాలోని ప్రతి మండల కేంద్రంలో ఆరే సంక్షేమ సంఘ భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని కేటాయించాలని, ప్రస్తుత భవనానికి అవసరమైన అభివృద్ధి పనులకు కావాల్సిన నిధులు మంజూరు చేయాలని కోరారు. అంతకు ముందు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్, వివేకానంద చౌక్, గాంధీ చౌక్, పొట్టి శ్రీరాములు చౌక్ మీదుగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షుడు బిక్కాజి, సింగిల్విండో చైర్మెన్ అలిబిన్‌అహ్మద్, ఆరె సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కమలాకర్, నాగయ్య, మారుతి, సంతోష్ పాల్గొన్నారు.

వాంకిడి : మండలకేంద్రంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 392వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆరె సంఘం అధ్యక్షుడు నౌగడె పెంటు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముండె విమలాబాయి, జెడ్పీటీసీ అజయ్‌కుమార్, సింగిల్ విండో చైర్మెన్ జాబిరె పెంటు, మాజీ సర్పంచ్ బండె తుకారాం, ఆరె సంఘం జిల్లా అధ్యక్షుడు బొట్టుపెల్లి జయరాం, బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు అశోక్, బీజేపీ నాయకులు ఎలుగతి సుచిత, ఆరె సంఘం నాయకులు దాదాజీ, నరేష్, మల్లయ్య, కాంగ్రెస్ అధ్యక్షుడు గుర్నులే నారాయణ, మాలీ సంఘం మండల అధ్యక్షుడు మెంగాజీ, బౌద్ధ సంఘం నాయకులు విజయ్, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బెజ్జూరు : మండలకేంద్రంలో ఛత్రపతి శివాజీ 394వ జయంతి ఉత్సవాలను ఆరె సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలకు ఎస్ఐ విక్రమ్ పాల్గొని శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బస్టాండు ప్రాంతంలో శివాజీ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ నిర్వహించి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పర్వీన్ సుల్తానా, సర్పంచ్ బుజాడి శేఖర్, ఆరె సంఘం నాయకులు బుజాడి సత్తయ్య, డుబ్బుల జనార్ధన్, నిలుకరి బాపు, దందెర ఇస్తారి, పద్మాకర్, డోకె మహేష్, కమలాకర్, జుమ్డె శ్రీనివాస్, తంగిడిపెల్లి మహేష్, జావీద్ పాల్గొన్నారు.

కౌటాల:మండల కేంద్రంలోని ఆరే సంక్షేమ సంఘం భవనంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 394వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు దనుర్కర్ వసంత్‌రావు జెండాను ఆవిష్కరించారు. వివిధ గ్రామాల్లో శివాజీ మహారాజ్ జెండాను ఆయా గ్రామాల అధ్యక్షులు ఆవిష్కరించినారు. పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆరెసంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సిర్పూర్(టి) : ఛత్రపతి శివాజీ 394వ జయంతిని మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన ఉత్సవాల్లో ఆరెకుల సంఘం మండల అధ్యక్షుడు చంకపూరి శంకర్ పాల్గొని ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివాజీ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని గత సంవత్సరం జిల్లా కలెక్టర్, తహసీల్దార్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆరెకుల సంఘం గౌరవ అధ్యక్షుడు ఎలుములె శంకర్, ఉపాధ్యక్షుడు బొట్టుపెల్లి మోహన్, కిర్మెరె శ్యాంరావు, దుర్గం ప్రశాంత్, చింతల సత్యనారాయణ, దందిరె సంతోష్, బొయిరె విశ్వనాథ్ పాల్గొన్నారు.

పెంచికల్‌పేట్ : మండలంలోని దరోగపెల్లి గ్రామంలో ఆరెకుల సంఘం ఆధ్వర్యంలో గ్రామంలో ఏర్పాటుచేసిన ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని సోమవారం ఆరె సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆరెకుల సంఘం తాలుకా అధ్యక్షుడు చాప్లె సత్యనారాయణ మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ జయంతి రోజున విగ్రహ ఆవిష్కరణ చేయడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు సాద్గరి దేవాజీ, ఉపాసి సంజీవ్, చంద్రమౌళి, జాజిమొగ్గ శ్రీనివాస్, ఆరెకుల సంఘం మండల అధ్యక్షుడు డోకె మహేష్, నాయకులు సముద్రాల రాజన్న, చౌదరి బండన్న, నాగేష్, మధూకర్, హరీష్, వెంకన్న, పోశన్న, నానాజీ పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ రూరల్ : కాగజ్‌నగర్ పట్టణం, మండలంలో సోమవారం ఛత్రపతి శివాజీ మహారాజ్ 394వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శివాజీ చౌక్‌లో బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో హిందూ ఉత్సవ సమితీ ఆర్గనైజర్ లెక్కల మురళీ, ఆరె సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని శివాజీ భవన్‌లో సిర్పూర్ తాలూకా అధ్యక్షులు చప్పిడి సత్యనారాయణ జెండావిష్కరణ చేశారు. శివాజీ భవన్‌లో హోమం, అన్నదాన వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుస శివ గౌడ్, దెబ్బటి శ్రీనివాస్, చనకపురి గణపతి, డోకే దామోదర్, లోనారే రవీందర్, నరులే రాందాస్, పాలే రామన్న, కుకిడే వెంకన్న, బోయిరే నానాజీ, లోకొండే బాలాజీ, ఎల్మలే అశోక్, ఆర్య గురూజీ, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

దహెగాం : మండల కేంద్రంతో పాటు మండలంలోని రాళ్లగూడ, ఇట్యాల, ఐనం, గిరవెల్లి తదితర గ్రామాల్లో సోమవారం ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా గ్రామాల్లో ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా జెండాను ఆవిష్కరించి చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో నాయకులు అల్గం మల్లేష్, తుమ్డె నారాయణ, పుల్గం నారాయణ, చపిడె సంజీవ్, బక్కయ్య, దామోధర్, సురేష్, బాబాజీ, తిరుపతి, కార్ అంజన్న, రాజన్న, డుబ్బుల దిలీప్ పాల్గొన్నారు.



సిర్పూర్(టి)



పెంచికల్‌పేట్



కాగజ్‌నగర్ రూరల్



దహెగాం

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
మంగళవారం | ఫిబ్రవరి 20, 2024 | www.navatelangana.com

తహసీల్దార్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-జైపూర్



తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన వనజారెడ్డిని స్థానిక కాంగ్రెస్ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇక్కడ పని చేసిన తహసీల్దార్ రమేష్ వేమనపల్లి మండలానికి బదిలీ కాగా నస్పూర్‌లో పని చేసిన వనజారెడ్డి తహసీల్దార్‌గా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా నాయకులు ఆమెను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎండీ ఫయాజోద్దీన్, జిల్లా నాయకులు రిక్కుల శ్రీనివాస్‌రెడ్డి, విశ్వంబర్‌రెడ్డి, సుంకరి శ్రీనివాస్, గుడెల్లి శ్రీనివాస్‌రెడ్డి, మండల పరిషత్ కోఆప్షన్ జైనోద్దీన్, యూత్ అధ్యక్షుడు ఆసంపల్లి శ్రీకాంత్, పున్నం యాదవ్, షరీఫోద్దీన్, నదీం, నామాల నాగరాజు పాల్గొన్నారు.

డీపీఆర్ఓగా బాధ్యతలు స్వీకరించిన జె.శారద

నవతెలంగాణ-నస్పూర్



జిల్లా పౌరసంబంధాల అధికారిగా జె.శారద సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చాంబర్‌లో కలెక్టర్ బదావత్ సంతోష్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలపై మీడియా సమన్వయంతో ప్రజలకు మరింత చేరువుగా విధులు నిర్వహించాలన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో మీడియా మానిటరింగ్ సర్టిఫికేషన్ కమిటీ, మీడియా సెంటర్లో ఎన్నికల అధికారులు, మీడియా ప్రతినిధుల సమన్వయంతో సమర్థవంతంగా పని చేయాలని అన్నారు.

మానవ హక్కులు పాలకుల భిక్ష కాదు

నవతెలంగాణ-రామకృష్ణాపూర్

మానవ హక్కులు పాలకుల బిక్ష కాదని విజిలెన్స్, యాంటీ కరప్షన్ కౌన్సిల్ (వీఏసీసీ) చైర్మన్, న్యాయవాది డా.రాజలింగు మోతె పేర్కొన్నారు. పట్టణంలోని స్థానిక సూపర్ బజార్ ఏరియా వీఏసీసీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన వేల్పుల వెంకటస్వామి ఎన్నికయ్యారు. ఈ నియామక ఉత్తర్వులను చైర్మన్ వారికి అందజేశారు. అనంతరం రాజలింగు మోతె మాట్లాడుతూ మానవ హక్కులు ప్రతి వ్యక్తికి పుట్టుకతో వచ్చే హక్కులనీ, ప్రతి సామాన్యుడికి ఈ హక్కులు అత్యవసరమైనవి అని అన్నారు. దేశంలో మానవ హక్కుల ఉల్లంఘనలు సర్వసాధారణ మయ్యాయని, ప్రజా ప్రతినిధులు తమ ఉపన్యాసాలలో చెబుతున్నట్టుగా చట్టం ముందు అందరూ సమానులే అంటున్నట్లు వారి పాలనలో మాత్రం ఆచరణలో కనిపించడం లేదని మండిపడ్డారు. దేశంలో మహిళల, బాలికల పట్ల హత్యలు, జాతి వివక్ష దాడులు నేటికి సమాజంలో కొనసాగుతున్నప్పటికీ, ప్రభుత్వాలు మాత్రం మానవ హక్కుల ఉల్లంఘన పట్ల చిత్త శుద్ధితో ముందడుగు వేసినట్లు కనిపించడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కలువల సతీష్ కుమార్, చిరంజీవి పాల్గొన్నారు.

విద్యార్థులు శాస్త్రీయ విజ్ఞానంపై ఆసక్తి పెంచుకోవాలి



నవతెలంగాణ-జన్నారం

విద్యార్థులు శాస్త్రీయ విజ్ఞానంపై ఆసక్తిని పెంచుకోవాలని మండల విద్యాశాఖ అధికారి విజయ్ కుమార్ సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ మండల స్థాయిలో నిర్వహించిన సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఆయన బహుమతులు అందజేశారు. మండలంలోని కలమడుగు జడ్పీఎస్ఎస్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన అంజన్, అశ్వక్ అనే విద్యార్థులు మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ ర్యాంకులు సాధించారు. వారికి ఈ సందర్భంగా బహుమతులు అందించడం జరిగిందని ఎంఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ట రాజమౌళి, ఉపాధ్యాయులు మురళీధర్, ఓం ప్రకాష్, రమేష్, రాజన్న, జగన్, సురేష్, చందులాల్, రఘుపతిరెడ్డి పాల్గొన్నారు.

ప్రజాసేవ చేసేందుకే రాజకీయాల్లోకి వస్తున్న

- ఆదివాసీ సేన రాష్ట్ర అధ్యక్షులు కోవ దౌలత్‌రావు



నవతెలంగాణ-జన్నారం

ప్రజాసేవ చేయడానికి ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తున్నానని ఆదివాసీ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోవ దౌలత్‌రావు మొకాశి అన్నారు. సోమవారం మండల, పరిధిలోని వివిధ గ్రామాలలో వారు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట సభల్లో ప్రజాల తరఫున గళం ఎత్తి ప్రజా సేవ చేయడానికే ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తున్నని ఆయన అన్నారు. కాంగ్రెస్ ఆదిలాబాద్ పార్లమెంటు అభ్యర్థిగా తనకే టికెట్ ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నామన్నారు. గిరిజనులు గిరిజన నేతలు ఏకమై తనను భారీ మెజార్టీతో గెలిపించే విధంగా కృషి చేయాలన్నారు. అనంతరం గిరిజన గ్రామాల్లో పర్యటించి గ్రామల ప్రజలతో మమేకమై వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ జన్నరం మండల అధ్యక్షుడు రాయిసిడం ఖాశీ, ఆదివాసి సేన మండల అధ్యక్షుడు దుర్వ యశ్వంత్, నైతం మోతిరాం, ఆత్రం రాజు, ఆత్రం జ్యోతిరాం, కేడీఆర్ సైన్యం అధ్యక్షులు కాల్లె బుచ్చన్న పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి



నవతెలంగాణ-జన్నారం

వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు నియమాలు పాటించాలని జన్నారం అదనపు ఎస్సై మృత్యుంజయ సర్కార్ స్నేహ యూత్ అధ్యక్షుడు దుమల రమేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నెహ్రూ యువ కేంద్రం, స్నేహ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫోన్కల్ గ్రామపంచాయతీలో ద్విచక్ర వాహనదారులకు ఆటో డ్రైవర్లకు, రోడ్డు నియమాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ఆటోలలో, ప్యాసింజర్‌ను ఎక్కించుకోవద్దన్నారు. అన్ని రకాల ధ్రువపత్రాలు కలిగి ఉండాలన్నారు. చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో సురేష్, పొన్కల్ వాసులు ఎల్లయ్య, హనుమాన్లు, యూత్ సభ్యులు ప్రశాంత్, ప్రవీణ్, శివ, అరుణ్ జై పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు న్యాయం చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్



నవతెలంగాణ-నస్పూర్

సమస్యలు ఎదుర్కొంటున్న అంగన్‌వాడీలకు న్యాయం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్‌కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో అంగన్‌వాడీ ఉద్యోగుల బదిలీలు, పదోన్నతులు సంబంధించి గత సంవత్సరంలో దరఖాస్తులు తీసుకున్న అధికారులు ఇప్పటివరకు ఆ ప్రక్రియను పూర్తి చేయలేదన్నారు. మరి ఈ విషయంలో అధికారులు ఎందుకు ఆలస్యం చేస్తున్నారో అర్థం కావడం లేదణి, ఇప్పటికైనా బదిలీలు, పదోన్నతులు ఆలస్యం చేయకుండా వెంటనే చేపట్టాలని, అదే విదంగా బదిలీల్లో ఏలాంటి అవకతవకలు జరగకుండా అర్హులైన ఉద్యోగులకు న్యాయం చేయాలని లేకుంటే ఆందోళన పోరాటాలు చేస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మాజీ జిల్లా కార్యదర్శి సంకె రవి, అంగన్‌వాడీ టీచర్లు, సీఐటీయూ నాయకులు శారదా, ప్రవీణ, దుర్గ, మాణిమల, లక్ష్మి పాల్గొన్నారు.

కాకా స్మారకార్థం నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలు



నవతెలంగాణ-రామకృష్ణాపూర్

పట్టణంలోని స్థానిక సింగరేణి ఠాగూర్ స్టేడియంలో సోమవారం చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కాకా వెంకటస్వామి స్మారకార్థం నియోజకవర్గ క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మా నాన్న కాకా వెంకట స్వామి జీవితం సామాన్యుడిగా ప్రారంభించి 70 వేల మంది నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇప్పించారని, సింగరేణి సంస్థ నష్టాల బారిన పడినపుడు 400 కోట్లను ఇప్పించి సింగరేణిని కాపాడారని పేర్కొన్నారు. లక్షమంది కార్మికులకు ఉద్యోగ భద్రతను కల్పించారని, రూరల్ డెవలప్మెంట్ కోసం 1998లో కేంద్ర జౌళి శాఖ మంత్రిగా కొనసాగిన కాలంలో ఐదువేల బడ్జెట్ నుంచి 25 వేల బడ్జెట్ పెంచేందుకు కృషి చేశారని అన్నారు. ప్రభుత్వ ప్రయివేటు రంగాల్లో పనిచేసే కార్మికులకు పెన్షన్ ఇప్పించిన ఘనత కాకా కే దక్కుతుందని తెలిపారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కోసం అప్పటి ముఖ్యమంత్రి వైఎస్‌ను ఒప్పించి ప్రాజెక్ట్ ఏర్పాటుకు కృషి చేశారని అన్నారు. పెద్దపల్లి పార్లమెంటుకు పరిమితం కాకుండా క్రికెట్ క్రీడను తెలంగాణ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు వచ్చే ఏడాది నుంచి కాకా వెంకటస్వామి స్మారక రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలను నిర్వహిస్తామమని, యువ నాయకుడు గడ్డం వంశీకృష్ణ ఆలోచనతోనే తెలంగాణ స్థాయిలో క్రికెట్ పోటీలను నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, యువజన నాయకులు, కార్యకర్తలు క్రీడాకారులు పాల్గొన్నారు.

గాంధారి మైసమ్మ జాతర పోస్టర్ల ఆవిష్కరణ



నవతెలంగాణ-జన్నారం

మందమర్రి మండలం బొక్కలగుట్ట వద్ద ఆదివాసీ నాయకపోడు కులస్తుల చే నిర్వహించే గాంధారి మైసమ్మ జాతర పోస్టర్లను సోమవారం పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై సతీశ్, ప్రెస్ క్లబ్‌లో నాయకపోడు సేవా సంఘం మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షుడు మార్నేని భూమేష్ ఆధ్వర్యంలో వేరువేరుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదివాసీ నాయకపోడు సేవా సంఘం మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షుడు భూమేశ్ మాట్లాడుతూ ఈ జాతర శుద్ధ పౌర్ణమి ఫిబ్రవరి 23, 24, 25 తేదీల్లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటగా 23వ తేదీన గోదావరి జలాల సేకరణ కోసం భీమన్న దేవుని ఆలయం నుంచి బయలుదేరుతారు. 24వ తేదీన భీమన్న మైసమ్మ పోచమ్మ మొక్కులు ఉంటాయన్నారు. సాయంత్రం 6 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 25వ తేదీన మైసమ్మ తల్లికి పెద్ద మొక్కులు తీర్చుకోవడం, ప్రజా దర్బార్ ఉంటుందని తెలిపారు. ఈ జాతరలో గిరిజనులు గిరిజనేతరులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకపోడు సేవా సంఘం తిమ్మాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆసునూరి ప్రభాకర్, నాయకులు ఆసునూరు వెంకయ్య, పిట్టల రాజన్న తత్ర రమేష్ పాల్గొన్నారు.

జాతర దుకాణ సముదాయాలకు వేలం పాట



నవతెలంగాణ-జైపూర్

మహా శివరాత్రి సందర్భంగా వేలాల గ్రామంలో మూడు రోజుల పాటు నిర్వహించే జాతరకు సంబంధించి వాహనాల పార్కింగ్, మరమరాలు (బోలుపేలాలు) కొబ్బరి కాయల విక్రయాలకు ఏర్పాటు చేసే దుకాణాలకు వేలం పాట నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధిఅధికారి సత్యనారాయణ ఆధ్వర్యంలో మండల పంచాయతి అధికారి అనిల్ కుమార్ బహిరంగంగా నిర్వహించిన వేలం పాటలో పువురు పాల్గొన్నారు. గ్రామ పంచాయతికి సంబంధించిన వాహణాల పార్కింగ్ నిర్వాహణ రూ.3.22 లక్షలకు తిరుపతి గౌడ్ దక్కించుకోగా కొబ్బరి కాయల విక్రయానికి సంబంధించి రూ.4.45 లక్షలకు సుందిళ్ల దేవయ్య సొంతమైంది. అదేవిధంగా మరమరాలు (బోలోపేలాలు) విక్రయించేందుకు రూ.55 వేలతో అనిల్ కుమార్ దక్కించుకున్నారు. మార్చి 7 నుంచి 10 వరకు నిర్వహించే వేలాల జాతరకు సంబంధించి బహిరంగ వేలం పాటలో గ్రామ పంచాయతి ప్రత్యేక అధికారి విద్యాసాగర్, దేవాదాయ శాఖ ఈఓ రమేష్, ఎంపీటీసీ బుడ రాజేశ్వరి, పంచాయతి కార్యదర్శి రాకేష్ పాల్గొన్నారు.

దేవాదయశాఖ ఆధ్వర్యంలో

మల్లిఖార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో లడ్డు ప్రసాదం విక్రయాలకు సంబంధించి రూ.3.75 లక్షలు, కొబ్బరి ముక్కల సేకరణకు సంబంధించి రూ.20 వేలు, గట్టుమల్లన్న సన్నిధిలో లడ్డు ప్రసాదం విక్రయాలకు సంబంధించి రూ.1.78 లక్షలు, కొబ్బరి ముక్కల సేకరణకు రూ.10 వేలతో అత్యధికంగా వేలం పాటను దక్కించుకున్నారని దేవాదాయ శాఖ ఈఓ రమేష్ తెలిపారు.

మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్

నవతెలంగాణ-కాసిపేట



మండల కేంద్రంలోని కాసిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. విద్యార్థులకు ఆన్‌లైన్‌లో ఫిజికల్ సైన్స్, బయోలజికల్ సైన్స్ సబ్జెక్టులలో పరీక్షలు నిర్వహించారు. ధర్మారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాటశాల విద్యార్థి కావ్యశ్రీ మొదటి బహుమతి సాధించింది. రెండో స్థానంలో మోడల్ స్కూల్ విద్యార్థి చంద్రహాసిణి, ధర్మారావుపేట పాఠశాల విద్యార్థి రిషిత గెలుపొందారు. ఈ కార్యక్రమంలో ఎల్బీఎన్టీ ఫోరం కన్వీనర్లు అన్నం రమణారెడ్డి, బండ శంకరి, సైన్స్ ఉపాధ్యాయులు రాజేశం, చిన్నయ్య, స్వర్ణ, గణేశ్, పాల్గొన్నారు.

మేడారం జాతరపై సమావేశం

నవతెలంగాణ-కాసిపేట



మండలంలోని ధర్మారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మేడారం సమ్మక్క సారలమ్మ జాతరపై నమూనా జిల్లా పరిషత్ సమావేశం నిర్వహించారు. జాతరలో జరుగుతున్న పర్యావరణ కాలుష్యం, తద్వారా తలెత్తే పరిణామాలు, ప్లాస్టిక్ వాడకం పట్ల ఎదురయ్యే అనర్థాల గురించి, అపరిచితుల పట్ల ఏ విధంగా ఉండాలనే విషయాలపై నిర్వహించే మాక్ జిల్లా పరిషత్ సమావేశం ఆసక్తికరంగా సాగింది. విద్యార్థులు, తల్లిదండ్రులలో సామాజిక, పర్యావరణ స్పృహ కలిగించే విధంగా ఈ కార్యక్రమం ఉందని హెచ్ఎం సుధాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, తిరుపతి, రాజేశం, లత, భాగ్యలక్ష్మీ, నజియా పాల్గొన్నారు.

స్కిల్ డెవలప్ మెంట్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే వివేక్



నవతెలంగాణ-మందమర్రి

స్కిల్ డెవలప్ మెంట్ ట్రైనింగ్ సెంటర్‌ను సోమవారం ఎమ్మెల్యే వివేక్ ప్రారంభించారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో సింగరేణి యాజమాన్యం, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ సంయుక్తంగా మందమర్రి ఏరియాలో స్కిల్ డెవలప్ మెంట్ ట్రైనింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేశాయి. కోర్సుల వారీగా ఏఆర్‌సీ అండ్ గ్యాస్ వెల్డింగ్ 29, కంప్యూటర్ అండ్ డీటీపీ 54, కాస్మెటలజీ 12, డ్రోన్ టెక్నీషియన్ 30, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ 8, సోలార్ టెక్నీషియన్ 104, టు వీలర్ మెకానిక్ 4, సెల్ ఫోన్ టెక్నీషియన్ 6 మొత్తం 249 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా సింగరేణి సీ అండ్ ఎండీ ఎన్ బలరాం, డైరెక్టర్(పా) శ్రీనివాస్, ఏఐటీయూసీ అధ్యక్షులు సీతారామయ్య, ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, మందమర్రి ఏరియా జీఎం మనోహర్ పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని కాసిపేట తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ అందె నాగ మల్లయ్య తెలిపారు. 6వ తరగతిలో 100 సీట్లు, 7-10 తరగతులలో మిగిలిన సీట్ల ప్రవేశ పరీక్ష కోసం దరఖాస్తుల చేసుకోవాలని సూచించారు. ఈ నెల ఫిబ్రవరి 22వ తేదీ వరకు ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, ఏప్రిల్ 1న హాల్ టికెట్ల డౌన్ లోడింగ్, 7న ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. మే 5న ఫలితాలు వెల్లడి అవుతాయని తెలిపారు. వివరాలకు తెలంగాణఎంఎస్.సీజీజీ.జీఓవీ.ఇన్ వెబ్‌సైట్ ద్వారా ఆన్ లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలనీ సూచించారు.

జాతరకు ప్రత్యేక బస్సు ప్రారంభం



నవతెలంగాణ-మందమర్రి

మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు ఆర్టీసీ బస్టాండ్ నుంచి ప్రత్యేక బస్సులను కేటాయించినట్టు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తెలిపారు. సోమవారం ఆర్టీసీ సంస్థ మేడారం జాతరకు కేటాయించిన ప్రత్యేక బస్సును ఆయన జెండా ఊపి ప్రారంభించారు. మేడారం వెళ్ళే భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ సంస్థ 55 ప్రత్యేక బస్సులను కేటాయించిందని పేర్కొన్నారు.

జిల్లా స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-జైపూర్

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 28న జిల్లా స్థాయిలో నిర్వహించు పోటీలకు భీమారం మండలం నుంచి ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు విక్రమ్ కుమార్ తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రభుత్వ పాఠశాల ఎనిమిది మంది విద్యార్థులకు సోమవారం ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. నర్సింగాపూర్, కేజీబీవీ, భీమారం, ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ఆన్‌లైన్ పోటీల్లో పాల్గొనగా భీమారం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థినులు అంకిత 8వ తరగతి, ప్రణీత 9వ తరగతి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. జిల్లా స్థాయి పోటీలు ఈ నెల 20న ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింగాపూర్ హెచ్ఎం సురేష్, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రావు, విగ్నేష్, చంద్రయ్య, రఘు, కవిత, జ్యోతి, కేజీబీవీ ఉపాధ్యాయులు జ్యోతి, స్వప్న, ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు హరి కుమార్ పాల్గొన్నారు.

కొడుకుపై హత్యాయత్నం చేసిన తండ్రి రిమాండ్

నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని కోమటిచేను గ్రామంలో కొడుకుపై హత్యయత్నం చేసిన గెడం వెంకటేశ్వర్‌ను రిమాండ్‌కు తరళించినట్టు కాసిపేట ఎస్ఐ గంగారం తెలిపారు. ఇటీవల కోమటిచేను గ్రామానికి చెందిన గెడం వసంత, తన కొడుకుతో కలిసి రేకుల షెడ్డులో నిద్రిపోతుండగా తన భర్త వెంకటేశ్వర్ డిజిల్ పోసి నిప్పుపెట్టి చంపే ప్రయత్నం చేశాడని భార్య వసంత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు వెంకటేశ్వరు అదుపులోకి తీసుకొని రిమాండ్ చేసి బెల్లంపల్లి కోర్టులో ప్రవేశపెట్టగా జడ్జి ఆదేశాలతో 'రిమాండ్ నిమిత్తం ఆసిఫాబాద్ సబ్ జైలుకు తరలించినట్లు వివరించారు.

ఊర కుక్క స్వైర విహారం

నవతెలంగాణ-హాజీపూర్

మంచిర్యాల పట్టణంలోని రామ్‌నగర్, ఎస్‌బీసీ కాలనీలో ఓ ఊర కుక్క స్వైర విహారం చేసింది. సోమవారం ఒకే సారి 40 మందిపై దాడి చేసి, విచక్షణ రహితంగా గాయపరిచింది. దీంతో గాయాల పాలైన వారు మంచిర్యాల ప్రభుత్వ ఆస్పత్రిలో చేరారు. రెండు రోజుల నుండే ఓ పిచ్చి కుక్క కాలనీలో తిరుగుతుందని మున్సిపల్ అధికారులకు సమాచారం అందించినప్పటికీ వారు పట్టించుకోలేదని, గతంలోను పిచ్చి కుక్కలు కొన్ని కాలనీల్లో తిరిగుతూ పలువురిపై దాడి చేసి గాయపరిచినట్లు బాధితులు తెలిపారు. సోమవారం ఉదయం నుంచి కుక్క కాలనీలో తిరుగుతూ, కనిపించిన వారినీ కరుస్తుందని, ఇంట్లో నుంచి బయటకు వెళ్ళాలంటేనే భయంగా ఉందని కాలనీ వాసులు తెలిపారు. కుక్కకాటుకు గురైన వారితో ఆస్పత్రి రద్దీగా మారింది.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
మంగళవారం | ఫిబ్రవరి 20, 2024 | www.navatelangana.com

బేకరిని ప్రారంభించిన ఎమ్మెల్యే కోవ లక్ష్మి

నవతెలంగాణ-రెబ్బెన



మండలకేంద్రంలో సోమవారం బాలాజీ రాందేవ్ స్వీట్ అండ్ బేకరి దుకాణాన్ని ఆసిఫాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోవలక్ష్మి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రెబ్బెన పట్టణ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండేందుకు ఈ షాపు ప్రారంభించడం అభినందనీయమన్నారు.

ఎంపీడీఓకు సన్మానం

నవతెలంగాణ-కాసిపేట



ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించిన సత్యనారాయణ సింగ్‌ను కాంగ్రెస్ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముత్యంపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మారం రాజ్ కుమార్, గౌరవ అధ్యక్షుడు సొప్పరి శ్రీను, కాంగ్రెస్ యూత్ లీడర్ మంద వెంకటేష్ పాల్గొన్నారు.

అంబులెన్స్ లేక ఐచర్‌లో తరలింపు



నవతెలంగాణ-నార్నూర్

మండలంలోని నడ్డంగూడ వద్ద సోమవారం ద్విచక్ర వాహనం అదుపు తప్పి జరిగిన ప్రమాదంలో యువకుడికి గాయలయ్యాయి. గమనించిన ప్రయాణికులు, దళిత హక్కుల సాధన సమితి జిల్లా నాయకులు జాదవ్ శేఖర్ 108 అంబులెన్స్‌కు కాల్‌చేశారు. ఆస్పత్రిలో అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో క్షతగ్రాతుడ్ని ఐచర్‌లో ఆస్పత్రికి తరలించారు. ప్రమాద బాధితుడు జైనత్ మండల కార్యదర్శిగా గుర్తించారు. ద్విచక్ర వాహనంతో నార్నూర్ వైపు వస్తున్న క్రమంలో అదుపు తప్పి ప్రమాదం జరిగినట్లు తెలిసింది. స్థానిక ఆస్పత్రిలో అంబులెన్స్‌ను అందుబాటులో ఉంచాలని స్థానికులు కోరుతున్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం



నవతెలంగాణ-రెబ్బెన

కాంగ్రెస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని కాంగ్రెస్ ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆజ్మీర శ్యాంనాయక్ అన్నారు. మండలంలోని నంబాల, కిష్టాపూర్ గ్రామాల్లో ఎన్‌ఆర్‌ఈజీయస్ ద్వారా మంజూరైన రూ.6 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులను సోమవారం భూమి పూజ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేయడంలో ప్రాధాన్యం ఇస్తుందన్నారు. రైతులకు కూడా రుణమాఫీ చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు లావుడె రమేష్, సీనియర్ నాయకులు గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు మోడెం సుదర్శన్‌గౌడ్, ఆనంద్‌రావు, మోడెం చిరంజీవిగౌడ్, చునార్కర్ తిరుపతి, మసాడి జగన్, దుర్గం అన్నాజీ, వేముర్ల వెంకటేష్, పర్శా గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

పసుల మల్లన్న ఆలయ నిర్మాణానికి విరాళం



నవతెలంగాణ-జన్నారం

మండల కేంద్రంలోని పసుల మల్లన్న దేవాలయం నిర్మాణానికి జెడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్ రూ.5 వేల విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ యాదవ సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు పిండి నరేష్ యాదవ్, గట్టు మహేష్ యాదవ్, ఉడతల రాహుల్ యాదవ్, ఉడతల గంగన్న యాదవ్, కొమురయ్య యాదవ్, లచ్చన్న యాదవ్, రామన్న యాదవ్, సల్ల మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.

సింగరేణి ప్రభావిత గ్రామాల వారికి ఉద్యోగావకాలు కల్పించాలి

- వేలాల జాతరలో సోలార్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయండి
- సింగరేణి సీఎండీని కలిసిన కాంగ్రెస్ నాయకులు



నవతెంలగాణ-జైపూర్

జైపూర్ సింగరేణి థర్మల్ విద్యుత్ ప్లాంట్‌తో పాటు ఇందారం ఓపస్‌కాస్ట్ గని ఏర్పాటుతో నష్టపోయిన పరిసర గ్రామాల వారికి సింగరేణిలో ఉద్యోగావకాశాలు కల్పించాలని స్థానిక కాంగ్రెస్ నాయకులు కోరారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామితో కలిసి సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్ నాయక్‌ను కలిశారు. ఈ సంధర్భంగా ప్రభావిత గ్రామాల్లో ఎదురవుతున్న ఇబ్బందులు, ఉత్పన్నమవుతున్న సమస్యలు విన్నవించిన నాయకులు సంస్థ పరంగా స్థానికులకు న్యాయం చేయాలని కోరారు. అదేవిధంగా మహా శివరాత్రిని పురస్కరించుకుని వేలాల జాతరకు లక్షల్లో తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం సోలార్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేపట్టే ముస్లీం సోదరుల సౌకర్యార్థం ఇందారం గ్రామంలో గల మజీద్ వద్ద లైటింగ్ ఏర్పాటుతో పాటు షెడ్డు నిర్మించాలని కోరారు. శివరాత్రి సంధర్భంగా ఇందారం గ్రామంలో గల శివాలయంలో భక్తుల రద్దితో ఆలయం చుట్టు షెడ్డు నిర్మించాలని కోరారు. లక్ష్మి దేవాలయం అభివృద్ధికి సహకరించాలని ఈ సంధర్భంగా కోరుతూ సీఎండీ బలరామ్ నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఫయాజోద్దీన్, రిక్కుల శ్రీనివాస్‌రెడ్డి, విశ్వంబర్‌రెడ్డి, ఆసంపల్లి శ్రీకాంత్, సుంకరి శ్రీనివాస్, మంతెన లక్ష్మన్, జైనోద్దీన్, నదీం, గుడెల్లి శ్రీనివాస్ రెడ్డి, షరీఫోద్దీన్ పాల్గొన్నారు.

పారదర్శకంగా ఎస్ఎస్ఆర్ ఓటరు జాబితా

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్



నస్పూర్: వీసీలో మాట్లాడుతున్న మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్

నవతెలంగాణ-నస్పూర్

ఫొటో ఓటరు జాబితా సవరణ కార్యక్రమం-2024లో భాగంగా భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఓటరు జాబితా రూపకల్పన, సవరణ కార్యక్రమం పారదర్శకంగా జరిగిందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు తుది ఓటరు జాబితా రూపొందించి విడుదల చేయడం జరిగిందని, ఫారం 6, 7, 8 ద్వారా అందిన దరఖాస్తులను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి పరిశీలించి ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసి తుది ఓటర్ల జాబితాను ప్రకటించామన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి సలహాలు, సూచనలను మేరకు మృతి చెందిన వారి వివరాలు జాబితా నుండి తొలగించేందుకు నోటీసులు జారీ చేసి విచారణ అనంతరం తొలగించామని పేర్కొన్నారు. ఎన్నికల సంబంధిత అంశాలపై స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం అందించాలని సూచించారు. పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో భాగంగా సెక్టార్, ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు, ప్రత్యేక నిఘా బృందాలకు శిక్షణ అందించి ఎన్నికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ బదావత్ సంతోష్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, మంచిర్యాల ఆర్డీఓ వి.రాములు, చెన్నూర్ ప్రత్యేక సబ్-కలెక్టర్ సిడాం దత్తు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నూతన జాబితా రూపొందించాం..

ఆసిఫాబాద్ : జిల్లాలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నూతన జాబితా రూపొందించామని కలెక్టర్ బోర్కడే హేమంత్ తెలిపారు. ఓటరు జాబితాకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్‌తో కలిసి జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు పార్టీల సూచనలు, సలహాలు తీసుకున్నట్లు వివరించారు. పార్లమెంట్ ఎన్నికలకు కూడా సిబ్బందిని సిద్ధం చేస్తున్నట్లు దీనికిగాను సెక్టార్ అధికారుల సమావేశం కూడా నిర్వహించినట్లు తెలిపారు. ఎన్నికలను పటిష్టంగా నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, డీఆర్‌ఓ లోకేశ్వరరావు, కాగజ్‌నగర్ ఆర్డిఓ సురేష్, తహసీల్దార్లు, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.



వీసీలో వివరాలు తెలియజేస్తున్న ఆసిఫాబాద్ కలెక్టర్ బోర్కడే హేమంత్

నిద్రావస్థలో ఆర్అండ్‌బీ శాఖ

- గుంతలమయంగా రోడ్డు
- ఇబ్బందులు చూడలేక గుంతలు పూడ్చుతున్న పంచాయతీ సిబ్బంది



రోడ్డుపై గుంతలను మట్టితో పూడ్చుతున్న బీబ్రా పంచాయతీ సిబ్బంది

నవతెలంగాణ-దహెగాం

ఏండ్లు గడుస్తున్నా కనీసం తట్టెడు మన్ను పోసే దిక్కులేదు. ప్రధాన రోడ్లు గుంతలుగా మారి నిత్యం వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు సైతం ప్రతిరోజు ఇదే రోడ్డు గుండా ప్రయాణం చేస్తున్నా కనీసం స్పందించడంలేదంటే సంబంధిత శాఖ అధికారులకు రోడ్ల మరమ్మత్తులపై ఉన్న చిత్తశుద్ధి ఏపాటితో అర్థం చేసుకోవచ్చు. దహెగాం మండలకేంద్రం నుండి కొత్మీర్ గ్రామం వరకు 12 కిలోమీటర్లు ఆర్అండ్‌బీ రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారింది. దీంతో దహెగాం నుండి కాగజ్‌నగర్ పట్టణానికి నిత్యం ప్రయాణించే వాహనదారులు గుంతల్లో పడి ప్రమాదాలు జరడగంతో పాటు వాహనాలు కూడా చెడిపోతున్నాయని వాపోతున్నారు. ఇంత జరుగుతున్న సంబంధిత శాఖ అధికారులు కనీసం రోడ్డుకు మరమ్మత్తులు కూడా చేయకపోవడంతో విసుగుపోయిన బీబ్రా గ్రామ పంచాయతీ సిబ్బంది తమ గ్రామ పొలిమేరల వరకైనా రోడ్ల గుంతలు పూడ్చాలని సంకల్పించారు. పంచాయతీ ట్రాక్టర్‌లో మట్టిని తీసుకొచ్చి గ్రామ సమీపం రోడ్ల గుంతలపై పడిన భారీ గుంతలను పూడ్చారు. ఇది చూసిన ప్రయాణికులు పంచాయతీ సిబ్బంది పనితీరును మెచ్చుకోవడంతో పాటు సంబంధిత అధికారుల పనితీరుపై విమర్శలు గుప్పిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి గుంతలమయమైన రోడ్డును బాగుచేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా శివాజీ మహారాజ్ జయంతి



దండెపల్లిలో..

నవతెలంగాణ-జన్నారం

మండలంలో కిష్టాపూర్, కవ్వాల్, దేవునిగూడా, కామన్పల్లి. ఇంధన్‌పల్లి, మందపల్లి గ్రామాల్లో సోమవారం చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని కవ్వాల్ గ్రామంలోని యువకులు ద్విచక్ర వాహనాలపై, ర్యాలీగా బయల్దేరి కవ్వాల్ నుంచి జన్నారం మీదుగా చింతలపల్లి గ్రామం వరకు డీజే సౌండ్‌తో, హిందూ వాహిని యువకులంతా కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. మండలంలోని మందపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ నెమలి కొండ ఆశ రాజ్ ఆధ్వర్యంలో గ్రామంలో ఏర్పాటు చేసిన చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళ అర్పించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కనికరం అశోక్ చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కే.బుచ్చయ్య, అంబటి లక్ష్మణ్, రైతు సంఘం నాయకులు కే లింగన్న, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గుడ్ల రాజన్న, మగ్గిడి జయ, ములకల రాజన్న పాల్గొన్నారు.

దండేపల్లి : చత్రపతి శివాజీ జయంతి వేడుకలు పురస్కరించుకొని బీజేపీ ఆధ్వర్యంలో శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని మేదరిపెట్ గ్రామం నుంచి కన్నెపల్లి చౌరస్తా వరకు కాషాయ జెండాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు.

కాసిపేట : మండల కేంద్రంలోని దేవాపూర్ పంచాయతీ అంబేద్కర్ భవన్‌లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బహుజన పోరాట యోధుడు చత్రపతి శివాజీ మహారాజ్ 394 జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళ్ళర్పించారు. ఈ కార్యక్రమానికి నాయకపోడ్ సేవ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్ముల బాపు, అంబేద్కర్ సంఘం కోశాధికారి చిప్పకుర్తి బాపు, దేవాపూర్ బుద్దిష్ట సొసైటీ సభ్యులు రాజు పాలేకర్, రజని పాలేకర్, జ్యోతి రామ్, కవిత, తిరుపతి కాంబ్లే, ఐద్వా జిల్లా నాయకురాలు విజయ, ముడిమడుగుల బ్రహ్మయ్య పాల్గొన్నారు.

రెబ్బెన : మండలకేంద్రంలో ఆరె సంక్షేమ సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 394వ జయంతి వేడుకలను మండల అధ్యక్షుడు చౌదరి సుభాష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ వేముర్ల సంతోష్, ఆరె సంఘం మండల ప్రధాన కార్యదర్శి, లక్ష్మీపూర్ మాజీ సర్పంచ్ కోలె శ్యాంరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు లావుడ్య రమేష్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇగురపు సంజీవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దుర్గం దేవాజీ, మోడెం సుదర్శన్‌గౌడ్, మోడెం చిరంజీవిగౌడ్, బీఆర్ఎస్ నాయకులు బొమ్మినేని శ్రీధర్, యూత్ కాంగ్రెస్ నాయకులు పూదరి హరీష్, మహేష్, ఆరె సంఘం నాయకులు చౌదరి నానయ్య, చౌదరి బాలు, నరేందర్, రవీందర్, రాందాస్, సాయిప్రసాద్, తిరుపతి, రౌతు శ్రీనివాస్ పాల్గొన్నారు.



రెబ్బెనలో..

బాలల హక్కుల రక్షణ కార్యశాలకు జిల్లా అధికారులు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో బాలల హక్కుల పరిరక్షణ కోసం జాతీయ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యశాలకు జిల్లా విద్యాధికారి పార్సి అశోక్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు బాల కార్మికులుగా ఎందుకు తయారవుతున్నారు, బడి బయట పిల్లలుగా ఉండడానికి కారణాలు, పరిష్కార మార్గాలు, తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాల మీద చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కోఆర్డినేటర్ ఉప్పులేటి శ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారులు వెంకటేశ్వర స్వామి, బిక్షపతి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు హనుమంతు, వెంకటేశ్వర్, ప్రభోద్ కుమార్ పాల్గొన్నారు.

జెడ్పీ చైర్మెన్‌కు ఆహ్వానం



నవతెలంగాణ-ఉట్నూర్

ఈనెల 20న ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో జరగనున్న సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలకు జెడ్పీ చైర్మెన్ జనార్ధన్‌కు సేవాలాల్ ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి బానోత్ గజానంద్ నాయక్ ఆహ్వానించారు. సోమవారం ఉట్నూర్‌లోని ఆయన నివాసంలో మర్యాద పుర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం ఇన్‌చార్జి చైర్మెన్ సురేష్ ఆడే, రాథోడ్ ఉత్తం, బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు జాదవ్ రెడ్డి నాయక్, యశ్వంత్ రావ్, గోపాల్ రావ్ జాదవ్, తుకారాం మహారాజ్, గంగారాం నాయక్, అన్నా భావు సాఠే అసోసియేషన్ అధ్యక్షుడు కోర్రల మహేందర్ ఉన్నారు.

జయంతి ఉత్సవానికి భారీగా తరలి రావాలి



నార్నూర్ : జిల్లా కేంద్రంలోని రాంలీలా మైదానంలో అధికారికంగా నిర్వహించే జరగనున్న సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవానికి భక్తులు భారీ సంఖ్యలో తరలి రావాలని ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ బానోత్ గజానంద్ నాయక్ అన్నారు. సోమవారం ఉమ్మడి నార్నూర్, గాదిగూడ మండలంలోని ఆయా తండాలో గ్రామ నాయక్, కారోబారీ, మాజీ సర్పంచ్ ఉపసర్పంచ్‌లతో కలిసి జయంతి ఉత్సవ కరపత్రాలు విడుదల చేశారు. జయంతి ఉత్సవానికి భారీ సంఖ్యలో భక్తులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ ఇన్‌ఛార్జి చైర్మెన్ సురేష్ ఆడే, వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు రెడ్డి నాయక్, తుకారాం మహారాజ్, యశ్వంత్ రావ్, రాథోడ్ మధుకర్, గోపాల్, రాథోడ్ సేసేరావ్, జాదవ్ బాబు, ఉప సర్పంచ్ విష్ణు, అన్నభావు సాఠే మండల అధ్యక్షుడు మహేందర్ ఉన్నారు.

యోగా గురువు సేవలు అభినందనీయం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

సమాజంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతో యోగ గురువు సంజయ్ బశెట్టివార్ సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. గత 18 సంవత్సరాలుగా ఆఫీసర్స్ క్లబ్‌లో యోగ శిక్షణాలు ఇస్తున్నారు. 18 సంవత్సరాలు పూర్తి చేసుకోవంతో సోమవారం వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దీనికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు యోగసానాలు వేసి అబ్బుర పరిచారు. అనంతరం ఎసీఎస్ ఎండీ వై.ఓంప్రకాష్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాజేశ్వర్, పలువురు యోగ గురువు సంజయ్‌ను శాలువతో సత్కరించారు. అనంతరం అక్కడే అసంపూర్తిగా ఉన్న భవనాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నలుగురు మంచి చేయలంటే యోగ కంటే ఎది లేదన్నారు. 18 సంవత్సరాలుగా సంజయ్ బషెట్టివార్ ఇక్కడ శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. ప్రజలకు ఆరోగ్యం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఐక్యరాజ్య సమితిలో యోగకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారన్నారు. నిత్యం ప్రతి ఒక్కరు యోగ చేసుకుంటు ఆరోగ్యంగా ఉండాలన్నారు.

ఇసుక రవాణాను అడ్డుకున్న మైనింగ్ అధికారులు

నవతెలంగాణ-జైపూర్

మండలంలోని రసూల్‌పల్లి శివారు నుంచి ఇసుక అక్రమంగా రవాణాకు ప్రయత్నిస్తున్న వాహణాలను మైనింగ్ అధికారులు అడ్డుకున్నారు. ఆదివారం రాత్రి పక్కా సమాచారం మేరకు నిఘా ఏర్పాటు చేసిన మైనింగ్ ఇన్‌చార్జి ఏడీ బాలు తెలిపారు. రసూల్‌పల్లి శివారులో అప్పటికే నిల్వ చేసిన అక్రమ ఇసుకను లారీ ద్వార తరలించేందకు ప్రయత్నిస్తున్న సమయంలో సిబ్బందితో కలిసి దాడి చేసి పట్టుకోవడం జరిగిందని పేర్కొన్నారు. సంఘటనా స్థలంలో ఒక లారీతో పాటు ఇసుకు నింపడం కోసం ఉపయోగిస్తున్న జేసీబీ, అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టుబడినట్లు తెలిపారు. పట్టుబడిన వాహణాలను స్థానిక పోలీసులకు అప్పగించినట్టు తెలిపారు. ఈ మేరకు తహసీల్దార్ వజనారెడ్డి రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ తిరుపతితో కలిసి సంఘటనా స్థలంలో సమారుగా 10 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుక నిల్వ చేసినట్లు గుర్తించారు.

